తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
శనివారం
03 మే 2025
పేజీలు : 8

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు
# పటిష్ట చర్యలు

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలి**

- జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు
- రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డి.సి.పి కరుణాకర్ తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు.పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రహదారి పై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియా లో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మిగతా 2లో



## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

**○ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పెద్దపల్లి,మే 02 (జనంసాక్షి) :**
భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మే 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై మిగతా 2లో

## ధాన్యం కొనుగోళ్లు చేయాలని రైతుల నిరసన

**కోనరావుపేట (జనంసాక్షి):**



కొనరావుపేట మండలం నిజాంబాద్ ఎక్స్ రోడ్ వద్ద రైతులు,బిఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు కొనుగోలు జాప్యం చేసి రైతులకు ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని, ఇటు లారీలు రాక కొనుగోలు కేంద్రంలో వడ్లు తూకం వేయక తూకం వేసిన పట్లు రైతులకు కటింగ్ పెడుతూ ఇబ్బంది గురి చేస్తున్నారని ఇప్పటికే 20 రోజుల నుండి కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన రైతులకు ఇప్పటివరకు కొనుగోలు చేపట్టలేదని వెంటనే కొనుగోలు జాప్యం చేయకుండా రైతులకు ఇబ్బంది చేయొద్దని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మాజీ ఎంపీపీ చంద్రయ్య మాజీ సర్పంచులు రైతులు తదితరులు పాల్గొన్నారు సుమారు గంటపాటు రోడ్డుపై బైఠాయించారు కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అక్కడికి చేరుకొని ఈ సమస్యను ఉన్నతి అధికార దృష్టికి తీసుకెళ్తానని త్వరలోనే కొనుగోలు ప్రారంభిస్తామని, జాప్యం కాకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు వెనుతిరిగి వెళ్లారు,

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**కామారెడ్డి జిల్లా లోని పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనంసాక్షి)**
భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన సమాచార హక్కు మరియు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో కామారెడ్డి ఐడిఓసి నందు పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 02-05-2025 రోజున నిర్వహించిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరై సలహాలు సూచనలు ఇచ్చి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొనుటకు పంచాయతి కార్యదర్శులకు సుచించినారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం మరియు స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం మిగతా 2లో



## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళా-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభసమాచార హక్కువంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర , వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు. అనంతరం మహిళా గ్రామ సభల ద్వారా మహిళా మరియు శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున పంచాయతీ కార్యదర్శులు పాల్గొనగా ఇట్టి కార్యక్రమమునకు యం.రాజేందర్ ఇంచార్జ్ అర్ టి ఎం, శ్రీమతి. పి.సవిత నిజామాబాద్ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, సీఈఓ అడిషనల్ కలెక్టర్ బి చందర్ నాయక్ బి కె డిపిఓ మురళి, డిఎల్ పి ఓ శ్రీనివాస్ మరియు ఎంపీడీవో కె గోపాలకృష్ణ, జి. కిషన్, సుపరిండేంట్ ఆర్ అండ్ బి రిసోర్స్ పర్సన్స్ హాజరైనారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు





ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్ ,కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలి : కలెక్టర్

పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 , అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించ వచ్చని అన్నారు.ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తాహాసిల్దార్ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి పిజి కళాశాలలో వార్షికోత్సవ సంబరాలు

- ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని గెలుపుకు బాటలు వేసుకోవాలి
- ములుగు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ కిషన్ జాదవ్

**సుల్తానాబాద్,మే 02(జనంసాక్షి) :** శుక్రవారం రోజున నర్సయ్య పల్లి లోని విజయ ఏసిఫంక్షన్ హాల్ లో శీవాణి డిగ్రీ మరియు పీజీ కళాశాల వార్షికోత్సవ సంబరాలు జరిగాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ములుగు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ కిషన్ జాదవ్ ఐ ఎఫ్ ఎస్ మాట్లాడుతూ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని గెలుపుకు బాటలు వేసుకోవాలి అని తెలిపారు.వారు మాట్లాడుతూ ఎందరో మేధావులు గొప్ప గొప్పవారు ఓటమి కి గల కారణాలను అన్వేషించుకుని ఆ తర్వాత విజయం సాధించారని తెలపడం జరిగింది విద్యార్థులు ఫెయిల్ అయినప్పుడు డిప్రెషన్ లోకి వెళ్లకుండా ఏ సబ్జెక్టులో ఏ చాప్టర్లో సరిగా చదవలేదో వాటిని ప్రణాళిక బద్ధంగా చదివి విజయం సాధించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రకాల స్కిల్స్ పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలపడం జరిగింది.కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థినిలు చదువుతున్నారు కాబట్టి ఆ విద్యార్థినులు తమ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషి చేయాలని తెలపడం జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు,ఈ విద్యా సంవత్సరం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను వార్షిక నివేదిక లో సమర్పించడం జరిగింది.వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలతో ఆహుతులను అలరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్,అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ



ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా,పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు,అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి 600 ఫీట్ల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభ మయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ధర్మారం మండలం లో 650 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక ఎంపిక చేసి ఇంచార్జ్ మంత్రి కి ప్రతిపాదనలు పంపుతామని అన్నారు. పెద్దపల్లి ,రామగుండం ,మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే లతో సమన్వయం చేసుకుంటూ 2,3 రోజులలో లబ్దిదారుల తుది ధృవీకరణ పూర్తి చేస్తామని అన్నారు. అర్హుల జాబితాను ఇంచార్జి మంత్రి ద్వారా ఆమో దింప జేసుకొని లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చర్యలు చేపడతామని అన్నారు.ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓలు బి.గంగయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసిల్దార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, రెవెన్యూ సిబ్బంది, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్

**ఎల్లారెడ్డిపేట, మే 02,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో పాఠశాల టాపర్లుగా నిలిచిన కె. మనీషా 546 మార్కులు, హలీమా 544 మార్కులు, కె. రోజా 529 మార్కులు, యండి మైస 528 మార్కులు, ఎస్కే సోగ్ర 525లను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది మేధావులు సమాజంలో అనేక రంగాల్లో ఉన్నారన్నారు. మీరు కూడా ఒక లక్ష్యాన్ని



పెట్టుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి ఆఫీసర్లు స్థిరపడి, తల్లిదండ్రులకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ఇంతమంచి ఫలితాలు సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు టీకాలు



**ఆర్మూర్ మే 2 (జనంసాక్షి):** పశువుల్లో వైరస్ వ్యాప్తి చెందకుండా రైతుల ఇంటింటికి వెళ్లి గాలికుంటు టీకాలు వేసినట్లు ఆర్మూర్ ఏరియా వెట ర్నరీ అధికారి జియావుద్దీన్ తెలిపారు. ఆర్మూర్ పట్టణ పరిధిలో 845 పశువులు,గేదెలకు టీకాలు వేయడం జరిగింది. జిల్లా అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి సందర్శించి టీకాల పనితీరును,సిబ్బందికి మార్గ నిర్దేశం చేస్తూ పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వైరస్ వ్యాధి సోకిన పశువులు బలహీన పడడం,పశువుల పాల ఉత్పత్తి తగ్గిపోవడం,ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడం,4 నెలల వయ స్సు దాటిన ప్రతి పశువుకు టీకాలు వేయించాలన్నారు. కావున ఈ అవ కాశాన్ని పాడి రైతులందరూ తప్పక వినియోగించుకోవాలని కోరారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**తంగళ్ళపల్లి మే 02(జనంసాక్షి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మం డల బిజెపి పార్టీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ప్రధా ని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోడీ తీర్మానించడం హర్షనీ యమని అన్నారు. ఈ నిర్ణయాన్ని తీసుకున్న సందర్భంగా ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలి పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రంలో కుల గణన లెక్కల ను తప్పుగా చూపిస్తున్నారని బీసీలకు అన్యాయం చేసే విధంగా వ్యవహ రించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జనాభా లెక్కల తో పాటు కుల గణనను బిసి, ఎస్సి, ఎస్టీలు కూడా స్వాగతిస్తున్నారని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షుడు శ్రీనివాస్,బీజేవైఎం మండల అధ్యక్షులు వినయ్ యాదవ్, మధుసూదన్,ఆశీర్వాద్, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండల నూతన ఎమ్మార్వోగా విధులు చేపట్టిన జి. శ్రీనివాస్

- మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు

**సైదాపూర్ మే 2 (జనంసాక్షి):** మండల కేంద్రనికి నూతన ఎమ్మార్వో వీణవంక మండలంలో విధులు నిర్వర్తించి బదిలీపై వచ్చిన వె.సైదాపూర్ ఎమ్మార్వోగా జి.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల నాయకులు సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ న్యదెండ్ల రాజ్ కుమార్, కూతురు విద్వాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సాయి కుమార్, బోనగిరి అనిల్, గడ్డం శేఖర్, గదపాక కొమురయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానము చేసి శుభాకాంక్షలు తెలియ చేసి స్వాగతం పలికారు.



## మరోసారి గాలివాన బీభత్సం

- ఓడేడ్ గ్రామపంచాయతీ పరిధిలో విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు



**ముత్తారం మే 02(జనంసాక్షి)** యాసంగి సీజ న్‌లో కురుస్తున్న అకాల వర్షాలు మండలాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఈదురు గాలుల తో వర్షం బీభత్సంగా కురుస్తుండడంతో చేతికొచ్చిన వరిపంట నామరూపాలు లేకుం డా పోతున్నది. గురువారం రోజు రాత్రి మండ లంలోని పలు గ్రామాలలో మరోసారి వర్షం విరుచుకుపడింది. దీంతో భారీ వృక్షాలు నేల కొరగగా, విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేతికొచ్చిన వరి పంట నేలపాలయింది. ఈ అకాల వర్షాలు రైతులను కోలుకోనియకుండా దెబ్బతీశాయి. ఒక్కటీ,రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షం కారణంగా జరిగిన పంట నష్టం అంచనా పూర్తికాకముందే మరోసారి భారీగా పంట నష్టం వాటిల్లటంతో ఏం చేయాలో తెలియక రైతా ంగం తలలు పట్టుకుంది. ప్రభుత్వ అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తులు చేస్తున్నారు.

## టిజిఎంఆర్ జేసి విద్యార్థుల ప్రతిభ అభినందనీయం





**ముత్తారం మే 02 (జనంసాక్షి):** ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష అభినందించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం కేశనపల్లి గ్రామా నికి చెందిన చొప్పరి మల్లేశ్వరి శంకర్ దంపతుల కుమార్తె సాహిత్య సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో 1000 కి 947 మార్కులు సాధించిన విద్యార్థిని ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా ప్రగతిని రాష్ట్రవ్యాప్తంగా ఇనుమడింప చేసిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి మార్కులు తెచ్చుకొని తమ జీవితాలను వెలుగు బాటలో ఉండే విధంగా కృషి చేస్తూ తల్లిదండ్రుల ఆశ లను సఫలీకృతం చేయాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కు లు సాధించడం గొప్ప విశేషమని భారత దేశ అభివృద్ధికి తమ వంతు కర్తవ్యంగా పాటుప డుతూ దేశ సమగ్ర అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రుల యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని కొనియాడుతూ విద్యార్థులు ఈ విధమైన మార్కులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక వర్గానికి, యాజమాన్యానికి శుభాభినందనలు తెలియజేశారు

## చెక్ డ్యామ్ కొరకు ప్రతిపాదన



**ముస్తాబాద్ ఏప్రిల్ 2(జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ వాగుమీద చెంబులోని బిల్కి వద్ద బోదారు గుండ్లు వద్ద రెండు చెక్‌డ్యాంలు కట్టుటకు ప్రతి పాదన లు పంపినారు. వాటియొక్క ప్రదేశా లను పెద్ది.రమేష్ ఎసి , అమరేందర్ రెడ్డి ఈ ఈ , రవీందర్ గ్రౌండ్ వాటర్ ఆఫీసర్, రవికుమార్, వంశి కృష్ణ సందర్శించినారు. దీనివలన భూగర్భ జలాలు అభివృద్ధి చెందును మరియు వాగు వెంట ఉన్న ఆయకట్టు అభివృద్ధి చెందును అని భావించినారు. ముస్తాబాద్ పోతుగల్ రైతులకు వ్యవసాయబావులకు భూగర్భ జలాలు అందుబాటులో ఉంటాయి సంవత్సరానికి రెండు పంటలు పండించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమంను మహిళలు వినియోగించుకోవాలి: డా.సన



**శంకరపట్నం మే2 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం చింతలపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. బాలింతలు తీసు కోవలసిన జాగ్రత్తలు, పోషకా హారంపై సూపర్వైజర్ అవగాహన కల్పించారు. ఆరోగ్య మహిళ కా ర్యక్రమం ద్వారా మహిళలు వారి ఆరోగ్య పరీక్షలు సకాలంలో చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని పల్లె దవాఖాన డా.సన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, అంగన్వాడి టీచర్లు ఆశాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



## ముగిసిన శంకర జయంతి ఉత్సవాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 2 (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గతనెల 28 నుండి శు క్రవారం వరకు శ్రీ జగద్గురు శంకరాచార్యుల వారి జయంతి (శం కర జయంతి) ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 5 రోజుల పాటు శ్రీ శంకర స్వామి వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకము, శంకర భాష్యము, శ్రీ బ్రహ్మసూత్ర భాష్యము, శ్రీ శంకర విజయ పురాణం,పారాయణము, సాయంత్రం ప్రవచనలు, ఉపదేశ సహస్ర గీతాభాష్య పారాయణము,శంకరాచార్య సహస్రనామ పారాయణ ము, శివగీత -శివసహస్ర నామ పారాయణలు నిర్వహించారు. శు క్రవారము ఉత్సవ చివరి రోజు సాయంత్రం నిర్వహించిన సదస్య ము, వసంత మాధవ పూజలతో శంకర జయంతి ఉత్సవాలు పూర్త యినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

## పెంటాకలాన్ ప్రభుత్వ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత



**బోధన్, మే 2 (జనంసాక్షి):** బోధన్ మండలం పెంటాకలాన్ గ్రామం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పది పరీక్ష ఫలితాల్లో వం దశాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం నర్సడిగల్ల అబ్బయ్య శు క్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అందు లో పి నిక్షిత 453 మార్కులు సాధించి రికార్డు సృష్టించిందన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయుల కృషి మరువలేనివని హెచ్ఎం అబ్బయ్య అన్నారు. అలాగే తల్లిదండ్రుల స హకారం ఈ విజయానికి తోడయిందని హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు



**మెట్ పల్లి, మే 02,(జనంసాక్షి):** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మహ మ్మద్ అజీమ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మా నించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐజేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ఉపాధ్యక్షులు జంగం విజ య్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్ సహాయ కార్యదర్శి పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ ,పానిగంటి మహేందర్, కుర్ర రాజేం దర్ , కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాష, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రతి ఒక్కరి హక్కు దానిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్క భారతీయ పౌరుని బాధ్యత




**కథలాపూర్, మే 2, (జనంసాక్షి):** ఏఐసీసీ,పిసిసి పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమ పాదయాత్ర లో భాగంగా ఈరోజు కథలాపూర్ మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్గారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం ప్రతి భారతీయునికి సమాన హక్కులు కల్పిస్తూ, రాజు పేద ధనిక బడుగు బలహీన వర్గ తారతమ్యాలు లేకుండా, హక్కులు & చట్టం అందరికీ సమానమే,అని ఆ హక్కుల సాధనకై కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా రాజ్యాంగానికి కట్టుబడి ఉందని చిన్న పెద్ద తేడా లేకుండా రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను అందరికీ పంచడమే కాంగ్రెస్ ధ్యేయమని కానీ కొందరు వ్యక్తులు కొన్ని పార్టీలు తమ స్వలాభం కోసం రాజ్యాంగాన్ని మార్చే కుట్రను చేస్తున్నారని, అలాంటి చర్యలను ప్రజలు గమనించి,మన రాజ్యాంగాన్ని మన బాధ్యత గా రక్షించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజన్న, ఏ ఎం సి. చైర్మన్ పూండ్రా నారాయణరెడ్డి, వెలిచాల సత్యనారాయణ, లింగారావు, న్యావానంద్ శేఖర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు ధనుంజయ రెడ్డి, ఎస్సీ సెల్ పంబల శంకర్, బీసీ సెల్ లింగ గౌడ్, మండల కార్యవర్గ సభ్యుడు జవాజీ రవి వెలిచలాసత్యనారాయణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్, కథలాపూర్ యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ అలాగే డైరెక్టర్లు ,గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ బూత్ కమిటీ సభ్యులు, పలు హోదాలు కలిగినటువంటి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అలాగే రాజ్యాంగ పరిరక్షణ అభిమానులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి

- ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానంలో మీడియా రంగం,పాత్రికేయులు
- సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం
- తెలంగాణప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి




**కరీంనగర్ బ్యూరో, మే 02 (జనంసాక్షి) :** ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం , లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్ , దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం , పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. సత్యం, కచ్చితత్వం, నిష్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనిని , అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్ , విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా , యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు , కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధుల చెక్కుల పంపిణీ కార్యక్రమం




**కథలాపూర్, మే 2 (జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని శుక్రవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు కథలాపూర్ మండల కేంద్రంలో ని రైతు వేదికలో వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది, ఇ సందర్భంగా ఆది శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల వల్ల హాస్పిటల్లో అయ్యే ఖర్చుతో ఎన్నో కుటుంబాలు చిన్న బిన్నం అవుతున్నాయని అట్టివారికి కొంతలో కొంతైనా ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి, ద్వారా పొందే ఆర్థిక సహాయం ఆర్థికంగా కృంగిపోకుండా ఉండటానికి కృషి చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారని, తెలిపారు,అలాగే రాష్ట్రంలో అమలవుతున్న కళ్యాణం లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను, లబ్ధిదారులకు కథలాపూర్ రైతు వేదిక వేదికగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజన్న, AMC చైర్మన్ పూండ్రా నారాయణరెడ్డి, వెలిచాల సత్యనారాయణ, కథలాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, లింగారావు, శేఖర్,MRO వినోద్, ప్రభుత్వ మండల స్థాయి అధికారులు, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు ధనుంజయ రెడ్డి, ఎస్సీ సెల్ పంబల శంకర్, బీసీ సెల్ లింగ గౌడ్, మండల కార్యవర్గ సభ్యుడు జవాజీ రవి , మండల సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్, కథలాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ అలాగే డైరెక్టర్లు ,గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ బూత్ కమిటీ సభ్యులు, పల హోదాలు కలిగినటువంటి నాయకులు కార్యకర్తలు, అలాగే ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు లబ్ధిదారులు హాజరయ్యారు

# భూ భారతి రిజిస్ట్రేషన్‌కు వచ్చే లబ్ధిదారులకు భోజన వసతి



**బోధన్, మే 2 (జనంసాక్షి):** బోధన్ మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉచిత భోజన వసతి కార్యక్రమాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ప్రారంభించారు. తహశీల్దార్ కార్యాలయానికి భూ భారతి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే లబ్ధిదారులకు ఉచిత భోజన వసతిని ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మండల తహశీల్దార్ విఠల్ కోరారు. ఈ మేరకు మధ్యాహ్నం భోజన సమయంలో ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## కమనీయం కడు రమణీయం....

# శ్రీ వెంకటేశ్వర కళ్యాణం



**ఇబ్రహీంపట్నం, మే 2, (జనంసాక్షి):** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణం శుక్రవారం నాడు కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో దేవకొండ సునీల్ రావు, రత్నకుమారి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గంగాధర్, బుమారెడ్డి, రమేష్,బాస్కర్ రెడ్డి, రాజా రెడ్డి, రాజన్న, గంగనర్సయ్య, విడిసి సభ్యులు లక్పతి, రెడ్డి సుధాకర్ ,బో డ రమేష్, రాజు, నర్సయ్య ,బుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తూకంలో కచ్చితత్వం పాటించాలి

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు



**మల్లాపూర్ మే02 (జనంసాక్షి):** ధాన్యం తూకంలో కచ్చితత్వం పాటించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూవ్వాడి కృష్ణారావుధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు శుక్రవారం ఈరోజు కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు గుండపెల్లి గ్రామంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలతతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సందర్భంగా స్థానిక రైతులు నిర్వాహకులతో మాట్లాడుతూ ఈ సూచన చేశారు. జువ్వాడి కృష్ణారావువెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుపుంద్ర శ్రీనివాసరెడ్డి స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టడి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి పై దౌర్జన్యం చేసిన వైద్యులపై కేసులు పెట్టాలి

**పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :**
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి విధులకు ఆటంకం కలిగించి భయభ్రాంతులకు గురిచేసిన గోదావరిఖని మమత హాస్పిటల్ యజమాన్యం, వైద్యులు,సిబ్బందిపై కేసులు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 26న జిల్లా వైద్యాధికారి డా. జి. అన్న ప్రసన్న కుమారి విధి నిర్వహణలో బాగంగా గోదావరిఖని మమత హాస్పిటల్ తనిఖీ చేయాగా అందులో అనుమతిలేని అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించారని తెలిపారు. చట్ట ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరమని తన విధి ప్రకారం చర్యలు తీసుకొనుచుండగా వైద్యులు నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి అడ్డుపడ్డారని అన్నారు.




డిఎంహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారిని నానా విధాలుగా బెదిరించిన డాక్టర్లపై తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు మహంకాళి స్వామి, అతని అనుచరులు, హాస్పిటల్ యజమాన్యం,రిసెప్షనిస్ట్ ఆనంద్ ద్వారా అధికారినిపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ, పెద్దపల్లి అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ సంకంపల్లి లక్ష్మయ్య, కట్కూరి సందీప్, కొంకటి లింగమూర్తి, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల కన్వీనర్లు బుసెల్లి నారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# శాంతినికేతన్ విద్యార్థులను అభినందించి జిల్లా కలెక్టర్

యైటింక్లయిన్ కాలని మే 02 (జనంసాక్షి) :
పట్టణములో శాంతినికేతస్ ఉన్నత పాఠశాలలో ఇటివల ప్రభుత్వం ప్రకటించి 10వ తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన ఎ. శ్రీవిన్య -581, ఆర్. శ్రీవాత్సవ - 580 లను జిల్లా కలెక్టర్ కొయశ్రీహర్ష అభినందించారు. శు క్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో విద్యార్థులను అభినందించి రాబోయే కాలంలో ఉన్నత చదువుల్లో రాణించాలని కలెక్టర్ విద్యార్థులను ఆకాంక్షించారు. చిన్నతనం నుండే చదువుతోపాటు క్రీడల్లో మరిన్ని సాధించాలని కోరారు. దీనికిగాను కృషి చేసిన పాఠశాల సిబ్బందిని, పోషకులను ప్రత్యేకంగా అభినందించారు.




# బలహీనవర్గాల బలం రాహుల్ గాంధీ

**○ కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు మహేష్**

**పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :**
బలహీన వర్గాల బలం అధినేత రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ అనుబంధ ఓబీసీ సెల్ జిల్లా అద్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా దేశం మొత్తం తిరిగిన రాహుల్ గాంధీ దేశంలో ఉన్న బలహీనవర్గాలకు వారెంతో వారికంత వాటా ఉండాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడే బలహీనవర్గాలు బాగుపడతాయని ఆలోచన చేశారని తెలిపారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కులగణన చేసినప్పుడే బలహీనవర్గాలు బాగుపడతాయని ఓబీసీ సెల్ పక్షాన అనేక పోరాటాలను నిర్వహించాలని దిశ నిర్దేశం చేసి పార్లమెంటు వేదికగా కేంద్రాన్ని నిలదేశారని గుర్తు చేశారు. ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఓబీసీ సెల్ పెద్దపల్లి మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, ఓబీసీ సెల్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతి, నాయకులు ఊరేటి మహేష్, సిరి శ్రీనివాస్ దరువుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియం బ్రోచర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం టెక్నోస్పార్క్ 2కె 25లి కార్యక్రమ బ్రోచర్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాల ఆధ్వర్యంలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం టెక్నో స్పార్క్-25 కార్యక్రమం మే 6వ తేదీన నిర్వహిస్తున్నామని.ఈ యొక్క కార్యక్రమంలో తమ కళాశాలలోని అన్ని విభాగాలు కలిసి టెక్నికల్ సింపోసియం నిర్వహిస్తూ జాతీయస్థాయి రాష్ట్రస్థాయి మరియు



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న అన్ని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను వారి యొక్క ప్రతిభను కనబరచడం కొరకు ఈ యొక్క ప్లాట్ఫారం దోహదపడుతుందని,ఈ యొక్క కార్యక్రమంలో అన్ని విభాగాలకు సంబంధించిన విద్యార్థులలో నైపుణ్యత వెలికి తీసే విధంగా కార్యక్రమాలు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, ప్రాజెక్ట్స్ ఎక్స్పో, జస్ట్ మినిట్ మరియు థీమ్ డాన్స్, షార్ట్ ఫిలిమ్స్ ,ఫన్ గేమ్స్, సింగింగ్ , ఫోటోగ్రఫీ పెయింటింగ్, రీల్స్, స్టాండప్ కామెడీ వంటి కార్యక్రమాల రూపొందించి అందులో పాల్గొన్న విద్యార్థులకు గెలుపొందిన వారికి ఆకర్షనీయమైన నగదు బహుమతి అందజేస్తామని దీనిని రాష్ట్రంలోని అన్ని మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న అన్ని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్,ఏవో సురేష్, రాజిరెడ్డి, విభాగ అధిపతులు డాక్టర్ నటరాజన్, స్వాతి, ప్రభాకర్, డాక్టర్ ఆరిఫ్, పద్మిని, చొప్పరి, వంశీ చందు తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం

## తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 09 గంటల నుండి కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ,వాసవి క్లబ్ ల సాహకారంతో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,మండలంలో ఉన్న అన్ని గ్రామాల రక్తదాతలు రక్తదానానికి ముందుకు రావాలని శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఈ రోజు ఆవిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఈ శిబిరంలో రక్తదాతలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.సమాజ సేవకులు,వేలాది మంది ఆడపిల్లల వివాహాలకు పుస్తే మట్టే లను అందజేసిన మానవతావాది తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాతలకు స్టీల్ వాటర్ బాటిల్ మరియు ప్రశంసా పత్రాలను,కీ చైన్ లను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్,ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నీల బాలు, వాసవి అధ్యక్షుడు నాగభూషణం, కోశాధికారి,రెడీశెట్టి నాగభూషణం, మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వ ప్రసాద్,,బచ్చు రామచంద్రం, మరియు అంతర్జాతీయ వాసవి కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్, పాల్గొన్నారు.

## లారీ ఢీకొని గ్రామపంచాయతీ కార్మికుడి మృతి

పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :
పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామపంచాయతీ సఫాయి కార్మికుడు ఎడేల్లి సదయ్య శుక్రవారం (46)రోడ్డు దాటే క్రమంలో ఏపీ 16 టి ఇ (2366) లారీ కరీంనగర్ వైపు వెళ్తూ సదయ్యను ఢీ కొట్టగా టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతినీ భార్య ఫిర్యాదు మేరకు బసంత్ నగర్ ఎస్ఐ స్వామి సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.



# మే 6న జాబ్ మేళా నిర్వహణ

**○ జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి,మే 02(జనంసాక్షి) :**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ లో ఉద్యోగాలు కల్పించుటకు మే 6న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ సంస్థలో 50 వేర్ హౌసింగ్ అసోసియేట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు, ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మే 6న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6309518695, 7093172221, 709317 2221, 709317222 8985336947,, నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## తాడికల్ అంగన్వాడీలో శుక్రవారం సభ

శంకరపట్నం మే2 జనంసాక్షి:
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈకార్య క్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణులకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. 3-6 సంవత్సరంల పిల్లలను అంగన్వాడి కేంద్రంకు పంపాలని, పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, హెల్త్ సూపర్వైజర్ అనిల్, అంగన్వాడీ టీచర్ పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాలలో ఆర్మూర్ శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం

**ఆర్మూర్,మే 2 ( జనంసాక్షి):**
ఏప్రిల్ 30 న విడుదలైన పది ఫలితాలలో ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. శివ మల్లార్ 586 మార్కులు,చిలక తన్వి 585 మార్కులు,చిలక అనన్య 584 మార్కులు,వేల్పుల రవితేజ 583 మార్కులతో రికార్డు సృష్టించారని ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను,వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. 72 మందిలో విద్యార్థుల్లో 62 మంది విద్యార్థులు 500 ఆ పై మార్కులు సాధించి రికార్డ్ క్రియేట్ చేశారన్నారు, ఈ కార్యక్రమంలో డీన్ రాకేష్,సి ఇన్చార్జి రాజేశ్వర్, అధ్యాపక బృంద పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దెబ్బకు బిజెపి కులగణన నిర్ణయం

- జోడో యాత్ర భారత దేశం ఏకం చేయడానికే
- రైతులపై భారాస,బిజెపి పార్టీలది కపట ప్రేమ
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా

**కోనరావుపేట (జనంసాక్షి):**



రాహుల్ గాంధీ దెబ్బకు బిజెపి కులగణన లెక్కల నిర్ణయం,జోడో యాత్రతో భారత దేశాన్ని ఏకం చేయడానికే, రైతులపై బారాస, బిజెపికపట ప్రేమ చూపిస్తుందని కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాష అన్నారు.శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో దేశ నాయకులు,పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి,తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డికి,ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నంప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల చిత్ర పటలకు మండల కాంగ్రెస్ పార్టీ తో కలిసి పాలాభిషేకంచేయడం జరిగిందని మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాష అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో రాష్ట్రాలలోని అన్ని వర్గాల ప్రజల బాధలు వారి ఆర్థిక స్థితి గతులు, జీవనపరిణామకు కళ్ళతో చూసి, తెలుసుకున్నారు. రాహుల్ గాంధీ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగణన చేస్తామని అనడంతోనే మోడీ, కేంద్ర ప్రభుత్వం కులగణన చెప్పడతాం అని నిర్ణయం తీసుకుందని అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యం కొనడం లేదని బారాస,బిజెపి పార్టీలు రైతులు లేని రైతు ధర్నా పేరిట రోడ్ల మీదికి వచ్చి రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని,ప్రతి వరి గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందావద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్,జిల్లా కార్యదర్శి బైరాగొని సందుగౌడ్,డైరెక్టర్ లు ఎండీ అజీమ్ పాష,లింబయ్య,వెంకటేశ్వర్లు, ప్రభాకర్,సాసాల మల్లేశం, బందెల సదానందం,గొట్టే రుక్మిణి,కరోళ్ల భాస్కర్, చందగిరి గోపాల్, యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, పాకాల వినయ్,రవి, శంకర్,ప్రదీప్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధాన్యం తూకంలో వేగం పెంచాలి..

**కొనుగోలు ధాన్యాన్ని వెంటనే తరలించాలి: రైతులు**

**గంబీ రావుపేట మే 2 జనంసాక్షి**
మండల కేంద్రంలో తో పాటు వివిధ గ్రామాల్లో ధాన్యం కోసి కొనుగోలు సెంటర్ కు తెచ్చి 15 రోజులు కావస్తున్న తూకం లో జాప్యం చేస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీనికి సంబంధించిన అధికారులు, కలెక్టర్ వచ్చి పరిశీలించి తూకం విషయంలో ఆలస్యం చేయవద్దని రవాణా విషయంలో కూడా జాప్యం చేయకూడదని ఎందుకంటే వాతావరణం ఎప్పుడు ఎలా ఉండేది మన చేతిలో లేదని కావున రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పిన సంగతి తెలిసిందే, అయినా కొనుగోలు సెంటర్లలో కొనుగోలు జాప్యం జరుగుతుందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా వేగం పెంచాలని రైతులు కోరుకుంటున్నారు . ఒకవేళ వర్షం వస్తే పరిస్థితి ఎలా ఉంటుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆలోచన చేసి ధాన్యం కొనుగోలు వేగం పెంచమని రైతులు కోరుకుంటున్నారు.



## చిన్న మల్లారెడ్డి గ్రామ మాల కుల నూతన కమిటీ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామ మాల కుల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన మాల కుల గౌరవ అధ్యక్షులుగా బి. పోచయ్య, బొలిగద్ద బాలరాజు ఆధ్వర్యంలో మాల కుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొల్లిగద్ద శివరాజు, ఉపాధ్యక్షుడిగా సుతారి సుధాకర్, కార్యదర్శిగా బొలిగద్ద పెద్ద కృష్ణ, కోశాధికారిగా బొలిగద్ద గోపాల్, సలహాదారులుగా బొలిగద్ద రాములు, బొలిగద్ద రాజు, బొలిగద్ద నెంబర్ శివ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ రాజ్, రాజ్ కుమార్, కృష్ణ, రాజు, నాగరాజ్, నవీన్, రవి, రాందాస్, బాలరాజు, శంకర్, సురేష్, శివలింగం, చిన్న రాజు, సత్యం, బాలరాజు, శివరాజు, నరసింహులు, చిన్న రాజు, లక్ష్మణ్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉంటే దేశాన్ని ఏ శక్తి ఆపలేదు

- ✧ ప్రతి ఒక్కరం ఇండియన్ ఆర్మీకి అండగా నిలవాలి
- ✧ బీజేపీ సీనియర్ నాయకులు, సామాజిక వేత్త కాసెట్టి కుమార్

**హుజురాబాద్/ మే 2 (జనంసాక్షి):**
దేశ ప్రజలంతా ఐక్యంగా ఉంటే ప్రపంచంలోని ఏ శక్తి కూడా అడ్డుకోదని బీజేపీ సీనియర్ నాయకులు, సామాజిక వేత్త కాసెట్టి కుమార్ అన్నారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ గడ్డపై పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయని పహల్గామ్ దాడి మరోసారి రుజువు చేసిందన్నారు. ఈ సంఘటన తర్వాత యావత్ దేశం ఆగ్రహం వెల్లబుకుతోంది. పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈ సంఘటనకు నిరసనగా జమ్మూ కాశ్మీర్ ప్రజలు కూడా వీధుల్లోకి వచ్చి



ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రతిపక్షాలు సైతం మోదీ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నాయని అన్నారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకోవాల్సిందే నంటూ ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని, ఈ సమయంలో మన మందరం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి, ఇండియన్ ఆర్మీకి అండగా నిలవాలని కాశెట్టి కుమార్ కోరారు.

## వడ్ల నాణ్యత పరిశీలనలో ఏఈఓ

**మేడిపల్లి (జనంసాక్షి):**



జగిత్యాల జిల్లా, పోరుమల్ల క్లస్టర్: మండల విస్తరణ అధికారి (ఏఈఓ) మామిడి రచన గారు కట్లకుంట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మ్యాచర్ పరికరం ద్వారా వడ్ల నాణ్యతను పరిశీలించారు. పరిశీలనలో విత్తన నాణ్యత, తేమ శాతం, కలుషిత ధాన్యం వంటి అంశాలపై పరీక్షలు నిర్వహించగా, మ్యాచర్ పరికరం సహాయంతో తక్కువ కాలంలో ఖచ్చితమైన ఫలితాలు వెల్లడయ్యాయి. అనంతరం మామిడి రచన గారు రైతులకు తగిన సాంకేతిక సూచనలు అందించి, ధాన్యం నాణ్యతపై అవగాహన కల్పించారు, ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రైతులు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ అహ్మద్ పాల్గొన్నారు.

## కేటీఆర్ త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు

**గంభీరావుపేట మే 2 (జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో, ఆంజనేయ స్వామి గుడిలో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఇటీవల జిమ్ చేస్తుండగా, ప్రమాదవశాత్తు నడుముకు గాయమై విశ్రాంతి తీసుకుంటున్న కేటీఆర్ , తొందరగా కోలుకొని, తిరిగి త్వరగా ప్రజాక్షేత్రంలోకి రావాలని ప్రార్థిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలోని రావి చెట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, నిర్వహించిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ సింగార నాగరాజుగౌడ్, సీనియర్ నాయకులు కరువారి శంకర్, పాపగారి శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పిట్ల బాబు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి చిట్టెంపల్లి బిక్షపతి, పటేల్, శంకర్, కార్యకర్తలు తదితరులు నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు.



## అకాల వర్షానికి అన్నదాతకు అపార నష్టం

**✧కొనుగోలు కేంద్రంలో కొట్టుకుపోయిన ధాన్యం..**

**ముత్తారం మే 02 (జనంసాక్షి)**





పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం రోజున రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు.ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయానికి ఒక్కసారిగా వర్షం పడటంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్ద అయింది. అదే విధంగా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన తీర్థాల మల్లయ్య, ఉగ్గే మల్లక్క లకు చెందిన ధాన్యం కాస్త కొట్టుకొని పోయాయి. మల్లయ్య మూడు ఎకరాల పంటపొలం సాగు చేసి కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురాగా సుమారు రెండు ఎకరాల ధాన్యం కొట్టుకుపోయాయి.అదే గ్రామానికి చెందిన ఉగ్గే మల్లక్కకు చెందిన ఎకరం ధాన్యం కాస్త మట్టిలో కి కొట్టుకొని పోయి చేతికి రాకుండా పోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి 20 రోజులు అవుతున్న కనీసం కాంటలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని చివరకు తాము నష్టపోవాల్సి వచ్చిందని రైతులు బోరున విలపించారు.

# ఖనిలో కొన్ని ప్రయివేట్ అస్పత్రుల ఆర్థిక దోపిడీ..

• కొన్నిటికి అనుమతులు సరిగ లేకున్నా యేథేచ్ఛాగా కొనసాగుతున్న వైనం.. • తనిఖీలకు వచ్చిన అధికారిని చంపేస్తామంటున్నా నిర్వాహకులు, అధికార పార్టీ నేతల బెదిరింపులు.. • దళిత వైద్య అధికారిని భయబ్రాంతులకు గురి చేయడం.. పెట్టి ప్రక్కన కూర్చోబెట్టుకొని ప్రయివేట్ అస్పత్రులకు అండగా ఉంటాం అనడం, జర్నలిస్టులను అవమానించడం దురదృష్టకరం.. • ఎమ్మెల్యే ప్రభుత్వ అస్పత్రిని ప్రోత్సాహించాల్సింది పోయి ప్రయివేట్ వైద్యులను..అవినీతి పరులను, వలసవాదులను ప్రోత్సహించడం సరికాదు.. • కోల్ సిటీని క్రైమ్ సిటీగా మార్చకుండా హెల్త్ సిటీగా మార్చండి.. •మద్దెల దినేష్..



**గోదావరిఖని,జనం సాక్షి:**
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పుట్టగొడుగుల్లా పుట్టుకస్తున్న ప్రైవెట్ అస్పత్రుల ఆగడాలు, ఆర్థిక దోపిడీ ఎలాంటి అనుమతులు లేకున్నా అధికార పార్టీ నేతల అండ దండలు ఉంటే సరిపోతుందనే ధీమాతో ఉండడం సిగ్గుచేటని, ఏప్రిల్ 26న పెద్దపల్లి జిల్లా వైద్య అధికారి (డీ ఏం అండ్ హెచ్ఓ ) మమత అస్పత్రి లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని స్కానింగ్ యంత్రానికి ఎలాంటి అనుమతులు లేవని నమ్మదగిన సమాచారంతో కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చి తనిఖీ చేస్తుంటే అస్పత్రి నిర్వాహకులు ఒకరు, అధికార పార్టీ మాజి ప్రజాప్రతినిధులు అస్పత్రికి చేరుకొని జిల్లా వైద్య అధికారి ఒక మహిళ అని కుడా చూడకుండా వారి పై దౌర్జన్యం చేయడం, చంపేస్తాం అని బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గపు చర్య అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.అనంతరం అయిన మాట్లాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం కోల్ సిటీ ని హెల్త్ సిటీగా మార్చాల్సింది పోయి క్రైం సిటీ గా మార్చుతారా అని అధికార పార్టీ నేతలను అయిన ప్రశ్నించారు.ఎక్కడి నుండో ఆంధ్ర వలసవాదులు ఇక్కడికి వచ్చి ప్రాంతం కాలుష్య ప్రాంతాన్ని ఆసరాగా చేసుకొని రోగుల దగ్గర ఇష్టానుసారంగా ఆర్థికంగా దోచుకోవడం ఆల్వాటుగా మారిందని అయిన విమర్శించారు.ఇక పోతే మొన్న జరిగినటువంటి జిల్లా వైద్య అధికారి పై బెదిరింపులు తనిఖీ కి వచ్చిన మహిళ అధికారిని అడ్డుకోవడం విచారణ చేసి పంచానామ చేస్తే వాటిని అధికారిని చేతుల నుండి బలవంతంగా గుంజుకొని చింపివేయడం జరిగిందంటే వారి ఆగడాలు అధికార అహంకారం, మరియు ఒక మాఫియా ల చేయడం ఏంటో అర్థం అవుతుందని అన్నారు.

అలాంటి వారిని స్థానిక శాసన సభ్యులు మందలించాల్సింది పోయి ప్రెస్ మీట్ పెట్టి మరి వారిని ప్రక్కన కూర్చోపెట్టుకొని ప్రోత్సహించినట్లు మాట్లాడటం మరియు ప్రయివేట్ అస్పత్రుల నిర్వాహకులను ఎవరిని ఏమనద్దు అధికారులు రావద్దు అని చెప్పకనే చెప్పినట్లు ఉందన్నారు.

ఎమ్మెల్యేకి ఆంధ్ర వలస వాదులైన వైద్యుల మీద ఎందుకు అంత ప్రేమ అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రభుత్వ అస్పత్రిలో కనీస సౌకర్యలు లేక పేద మధ్యతరగతి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని కనీసం డయాగ్నటిక్ సెంటర్ ను ఏర్పాటు చేయలేని పరిస్థితిలో మీరు.. మీ ప్రభుత్వం ఉందని, ప్రమాదాలకు నిలయమైన పారిశ్రామిక ప్రాంతం కనీసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఫిజియోథెరపీ కూడా ఏర్పాటు చేయకపోవడం మీ అభివృద్ధికి ఇదే నిదర్శనం, ఆసుపత్రికి కనీసం సూపరిండెంట్ను నియమించకుండా మీకు అనుకూలంగా ఉండే ప్రిన్సిపల్ గారిని బదిలీ చేయకుండా వారి ఇద్దరినీ ఎక్కడికి బదిలీ చేయకుండా మీకు అనుకూలంగా ఉన్నారని మీ వాళ్ళకి అందులో ఉద్యోగాలు పెట్టించుకుంటూ ఇతర నిరుద్యోగులను పట్టించుకువడం మర్చిపోయారు, ప్రయివేట్ అస్పత్రులను కాదు ప్రోత్సహించేది కాదు ప్రభుత్వ అందులో పారదర్శకంగా నాణ్యతమైన దాన్ని ప్రజలకు అందించండి ఉద్యోగ ఉపాధి అవకాశాలు నోటిఫికేషన్ ద్వారా నిర్వహించండి ఉద్యో ఉద్యోగాలు అంగట్లో సరుకులు లాగా మీకు తెలియకుండా మీ కింది వారే అమ్ముకోవడం గమనించండి కోల్ సిటీని క్రైమ్ సిటీగా కాకుండా హెల్త్ సిటీగా మార్చాలని ఎమ్మెల్యే గారికి తెలియజేస్తున్నాం.

ఈ ప్రాంత ప్రజలను జర్నలిస్టులను బెదిరిస్తే ఎవరు బెదురురని చైతన్యం కలిగిన ప్రాంతం మన పారిశ్రామిక ప్రాంతమని మీరు కూడా ఎన్నో సమస్యల మీద పోరాటం చేసి ఎన్నో అవంతరాలు ఎదుర్కొని జర్నలిస్టులు మరియు ప్రజల ద్వారానే సభలకు ఎన్నికయ్యారని వారికి గుర్తు చేశారు.

పోరాటాల పురిటి గడ్డ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం తోలు వస్తూనే ఉంటాయి పోతూనే ఉంటాయి ప్రజాప్రతినిధులు మారుతూనే ఉంటారు ప్రజలు మాత్రం ప్రజా ప్రతినిధులు చేస్తున్నటువంటి గమనిస్తూనే ఉంటారు, సరైన సమయం చూసి ఓట్ల ద్వారా సమాధానం చేప్తారు కానీ ఎవరికి భయపడరని హెచ్చరించారు. ప్రైవేట్ ఆస్పత్రులను ప్రోత్సహించకుండా ప్రైవేట్ ఆస్పత్రులు అనుమతి లేనివి అధికారులు తనిఖీలు చేసి సీజ్ చేయాలని దినేష్ హెచ్చరించారు.



## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం అందించిన భీం యువత

**ఎల్లారెడ్డిపేట, మే 02,(జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామానికి చెందిన నీరంక లత అనే ఆశావర్కర్ గత కొన్ని నెలలుగా క్యాన్సర్తో బాధపడుతూ ఇల్లు గడువడం కష్టంగా ఉండడంతో శుక్రవారం ఎల్లారెడ్డిపేట భీం యూత్ సభ్యులు సహాయం చేశారు. ఎల్లారెడ్డిపేటకు చెందిన భీం యూత్ సభ్యులు లత స్వగ్రామానికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం 12000 రూపాయలు, 50 కిలోల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా భీం యూత్ సభ్యులు మాట్లాడుతూ దుమాల గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న నీరంక లత గత సంవత్సర కాలం నుండి క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన రెండు శాస్త్ర చిక్రితలు చేయించుకొని ఆ కుటుంబం అప్పుల్లో కూరుకొని ఇల్లు గడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దాతలు ముందుకు వచ్చి నీరంక లతకు సహాయం అందించాలని కోరారు. బాధితురాలి సెల్ నెంబర్ 8309071003 ఫోన్ పేకు లేదా నేరుగా వచ్చి సహాయం చేయాలని భీం యూత్ సభ్యులు కోరారు. భీం యూత్ సభ్యులు చేస్తున్న సహాయాలను చూసి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సహాయం అందించిన వారిలో సందీప్, జితేందర్, అరుణ్, కిరణ్లు పాల్గొన్నారు.

## మరణానంతరం నేత్ర, అవయవదానానికి అంగీకారం..



◆ కూతురు పుట్టిన రోజున ప్రకటించిన తల్లిదండ్రులు..
◆ దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక మార్కండేయకాలనీకి చెందిన సింగరేణి కాంట్రాక్టర్ కట్ల లక్ష్మీనారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆయన భార్య కట్ల స్వరూప దంపతులు శుక్రవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. వారి కూతురు శ్రీమేధ పుట్టినరోజు సందర్భంగా దంపతులు ఇద్దరూ తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలను దానాలను చేస్తామని అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో, గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీ హెచ్ లింగమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసుకు దంపతులు వారి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... దంపతులు తీసుకున్న నిర్ణయం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంద కొనియాడారు. మరణానంతరం నేత్రాలు , అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం దంపతులకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ప్రతినిధులు తాడబోయిన రాములు, సరోజన, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నాగుల శంకర్, సుందర్, దబ్బెటి శంకర్, కుటుంబ సభ్యులు సమ్మక్క, చంద్రశేఖర్, స్రవంతి, సాహితీ, ప్రవీణ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కృష్ణారావుతో మక్కన్ భేటి..

**గోదావరిఖని, జనంసాక్షి:**
డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి రామకృష్ణ రావుకు రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ “తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే స్థాయిలో సీఎస్ పదవి ఉంటుంది. అటువంటి పదవిలో రామకృష్ణ రావు నియమితులవ్వడం ఆనందకరం. ఆయన్ను చీఫ్ సెక్రటరీగా నియమించిన ప్రభుత్వం నిర్ణయం అభినందనీయం,” అని పేర్కొన్నారు.అలాగే, ఆయన అనుభవం, పరిపాలనా నైపుణ్యం ద్వారా రాష్ట్ర అభివృద్ధిలో మరింత పురోగతి సాధిస్తారని శాసనసభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్రైస్తవుడిపై జరిగిన దాడిపై చర్యలు తీసుకోవాలి..

### - గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..




**గోదావరిఖని, జనంసాక్షి:**
మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ గోదావరిఖని బస్ స్టాండ్‌లో ఓ క్రైస్తవుడిపై జరిగిన అవమానకర ఘటనపై చర్యలు తీసుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డికి ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిక్మెట్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 30 బుధవారం గోదావరిఖని బస్ స్టాండ్‌లో చోటుచేసుకున్న ఒక సంఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోందని, అందులో ఓ క్రైస్తవ వ్యక్తి మతపరమైన కరపత్రాలు పంచుతున్నాడన్న కారణంతో, కొంత మంది మతోన్మాదులు అతనిని బలవంతంగా బస్టాండ్‌లో మోకాళ్ళ మీద కూర్చొబెట్టి, ముక్కు భూమికి రాయించి, బూతులు మాట్లాడుతూ అవమానకరంగా వ్యవహరించారని, అంతేకాక, బలవంతంగా మతమార్పిడి చేయించారని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్యని అన్నారు.ఈ ఘటనకు పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని, ఈ చర్యకు మద్దతుగా వ్యవహరించిన బస్ స్టాండ్ సెక్యూరిటిని తక్షణం సస్పెండ్ చేసి, దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో గోదావరిఖని ప్రాంతంలో మత సామరస్యం నిలుపుకునే విధంగా, ఇలాంటి చర్యలు మరల జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్

**పెద్ద కొడప్గల్ మే 02 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సొసైటీలో నిర్వహిస్తున్న జొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ ప్రోక్యూర్మెంట్ మేనేజర్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను, జొన్న కొనుగోలును పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం మహేష్ కుమార్, అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, సెక్రెటరీ సందీప్ కుమార్, తదితరులు ఉన్నారు.





## ఎస్ పిఆర్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనం సాక్షి)
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని స్వప్నలోక్ ఎస్పీఆర్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ లో పదవ తరగతి పరీక్షల్లో భాగంగా 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ ర్యాంకును సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ కొమిరెడ్డి మారుతి గురువారం తెలిపారు. తమ పాఠశాలలో చదివిన మరో ఇద్దరు కొండ గాయత్రి, తొడుపునూరు శ్రీనీతలు 590 మార్కులు సాధించి ఎస్పిఆర్ పాఠశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చినందుకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన నిమ్మ హర్షిత తండ్రి శశి కుమార్ తమ కూతురు రాష్ట్రర్యాంక్ సాధించడం ఆనందంగా ఉందని కృషి చేసిన ఎస్పిఆర్ స్కూల్ పాఠశాల మేనేజ్మెంట్ తో పాటు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆనందం వ్యక్తం చేశారు.



## సిపిఐ మండల కార్యదర్శిగా నాగెల్లి లక్ష్మారెడ్డి

**చిగురుమామిడి, మే 01(జనం సాక్షి)**

భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) చిగురుమామిడి మండల 19వ మహాసభ లో మండల కార్యదర్శిగా లంబాడిపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి లక్ష్మారెడ్డి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల సహాయ కార్యదర్శిగా ఓగులాపూర్ గ్రామానికి చెందిన బూడిద సదాశివ, ముల్కనూర్ గ్రామానికి చెందిన పైడిపెల్లి వెంకటేష్,రేకొండ గ్రామానికి చెందిన చాడ శ్రీధర్ రెడ్డి లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నికునట్లు జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, మండల ప్రతినిధులకు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రశాంత్ నగర్ లో వ్యక్తిపై దాడి..

**గోదావరిఖని, జనంసాక్షి:**

స్థానిక ప్రశాంత్ నగర్ కు చెందిన చీమల తిరుపతి పై అదే కాలనీకి చెందిన ఇద్దరు వ్యక్తులు శుక్రవారం సాయంత్రం బోనగిరి రాకేష్ , రాగుల రాజశేఖర్ ఇద్దరు కత్తులతో దాడి చేసి గాయపరిచినారు. ఈ దాడిలో చీమల తిరుపతి తలకు, పొట్ట పైన, ఎడం వైపు రక్త గాయాలయ్యాయి. తిరుపతి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నదనీ, తిరుపతి భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు నిందితుల పైన కేసు నమోదు చేశామని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. విచారణ కొనసాగుతున్నదనీ, వీరు ముగ్గురు గతంలో 2021 సంవత్సరంలో బండారి మొగిలి అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితులని సిఐ తెలిపాడు. ప్రస్తుతం ఆ కేసు కోర్టు విచారణలో ఉందని, కేసుకు సంబంధించి వీరి మధ్య గొడవ జరిగి ఈ నేరం జరిగినట్టు తెలుస్తోందన్నారు. ఈ నేరం పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 (జనం సాక్షి)

వేసవి కాలంలో వడ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమయితే తప్ప బయటికి వెళ్ల కూడదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వేసవిలో చేయవలసినవి, చేయకూడనివి కరపత్రాల రూపంలో ప్రచారం సాగించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా గ్రామాల్లో పాటల రూపంలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు చల్లని ప్రదేశాల్లో ఉండటానికి ప్రయత్నించాలని, బయటికి వెళ్ళడం అత్యవసరం అయితే గొడుగు లేదా టోపీ, తలపాగా కట్టుకోవాలని తెలిపారు. ఎండలో తేలికపాటి శారీరక శ్రమకు మాత్రమే హాజరు కావాలన్నారు. ఉప్పుతో గల మజ్జిగ లేదా గ్లూకోజ్ నీటిని ఎక్కువగా తీసుకోవాలని, ద్రవ పదార్థాలు, పండ్లరసాలు తీసుకోవడం జరగాలని తెలిపారు. వడ దెబ్బకు గురైన వ్యక్తులను చల్లని ప్రదేశాలకు తరలించాలని, వేడితో బాధపడుతున్న వారికి వదులు దుస్తులు ధరించాలని అన్నారు. వడ దెబ్బ సోకిన వారు తీవ్రంగా ఉంటే వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని అన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రత్యక్ష సూర్యకాంతికి గురికాకుండా ఉండాలని, నలుపు, సింథటిక్, మంద పాటి దుస్తులను వినియోగించకూడదని తెలిపారు. వేసవిలో ఉప్పు కలిపిన ద్రావణం ను ఎక్కువగా తీసుకోవాలని, నివసించే గదుల్లోకి వేడి గాలి సోకకుండా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.



## విద్యార్థులకు విద్య తో పాటు విలువలు నేర్పాలి

### కవ్వ లక్ష్మారెడ్డి

**సైదాపూర్ మే 2 (జనంసాక్షి)**
విద్యార్థులకు విధ్య తో పాటు విలువలు నేర్పాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసి చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి అన్నారు.డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర రెండవ రోజు కార్యక్రమం సర్వాయి పేట, పెర్కపల్లి, ఆకునూరు, వెంకటేశ్వర్లపల్లి,ఘనపూర్,రాయికల్ గ్రామాల్లో స్వశక్తి సంఘాలు,జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన పై వడ్లకొండ అనిల్ కుమార్ కళాకారుల బృందం డ్రగ్స్,గుట్కాలు,సామాజిక చైతన్య గీతాలతో అలరించారు. రాయికల్ గ్రామంలో పలువురు మాట్లాడుతూ గ్రామాల్లోకి డ్రగ్స్ రాకుండా పిల్లలు,యువత దాని బారిన పడకుండా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని,కుటుంబాన్ని గ్రామాన్ని,డ్రగ్స్ రహిత గ్రామంగా చేయాలని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం నినాదాలతో ర్యాలీ తీశారు.ఇక్కడ జే ఏ సి కో ఆర్డినేటర్ డ్యాగల సారయ్య, పద్మ,శ్రీదేవి,సింగ్,ప్రవీణ్, రవీందర్ రెడ్డి,కుమారస్వామి,ఆశీర్వాదం,ప్రభాకర్,వెంకన్న,సీసీలు అనపురం రమేశ్,శ్రీనివాస్ రెడ్డి, బైరీ జమున,పూదరి రాజేశ్వరి,విఓఏ లు ఏనుగుల రజిత,బ బత్తులచెంద్రకల,చిట్టి వాణిశ్రీ,శనిగరపు రజిత,వోలాద్రి రజిత, సబ్బని సువర్ణ,ఈదులకంటి అనిత,ఆయా గ్రామాల అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు,లీడర్లు,స్వశక్తి సంఘాల సభ్యులు,హెల్త్ సిబ్బంది,ఫిల్డ్ అసిస్టెంట్లు,కళాకారులు, , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన చల్మెడ



**కథలాపూర్, మే 2 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలం దూలూరు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు డా.లక్ష్మినారాయణ-ఆండాలమ్మ దంపతులను చల్మెడ శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కార్యకర్తలు గుండరపు గంగాధర్, మేడిపల్లి రాజిరెడ్డి, వెంకటేశ్వర రావు,నల్ల గంగాధర్, మహేష్, మిట్టపల్లి శ్రీనివాస్, రాజేందర్, నరహరి, శివరాం మామిడిపల్లి రవి, కిరణ్ రావు, ముష్ణం కిరణ్, దేవేందర్ రెడ్డి, సాగర్ రావు, లింబాద్రి, శ్రీధర్, ముజీబ్ తదితరులు ఉన్నారు.